కర్నూలు | నంద్యాల
వార్త
11 ఆగస్టు , 2023 శుక్రవారం పేజీలు 4

# ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం

- నిరుద్యోగ యువతే లక్ష్యంగా టార్గెట్
- ఐదుమంది నిందితులు అరెస్టు
- రూ.35 లక్షలు స్వాధీనం



**నంద్యాల క్రైం, ఆగష్టు 10, ప్రభాతవార్త:** నిరుద్యోగ యువత లక్ష్యంగా భారీగా మోసానికి తెరలేపిన ఐదు మంది ముద్దాయిలు నటరాజ్ శేఖర, సూర్యదేవర అనిల్‌కుమార్, వీరచైతన్య (హైదరాబాద్), సనావుల్లా (హైదరాబాద్), పాలేం అశోక్‌రెడ్డిలను కర్నూలు కొత్తబస్టాండ్ వద్ద అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉద్యోగాల కోసం ఎదురుచుస్తున్న అభ్యర్థులను నిలువునా ముంచెందుకు కొంత మంది ఏజెంట్లను నియమించుకొని జాయినింగ్ లెటర్లు, శిక్షణ తరగతులు ఏర్పాటుచేస్తు కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆదాయపన్ను శాఖలో టాక్స్ అసిస్టెంటు, టాక్సీ ఇన్‌స్పెక్టరు, సచివాలయం, రైల్వేశాఖ, అగ్రికల్చర్ అసిస్టెంటు మొదలగు ప్రభుత్వ ప్రైవేట్ రంగసంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను టోకర చేశారని తెలిపారు. ఉమాదేవి నందికొట్కూరు సాయిబాబానగర్ ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు వేగవంతం చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పీ శ్రీనాథరావు పర్యవేక్షణలో నందికొట్కూరు సిఐ విజయభాస్కర్, ఎన్ వెంకటరమణ ఎస్ఐ సిబ్బంది దాడిలో పట్టుకున్నట్లు తెలిపారు. ముద్దాయిలు ఏ1 కాంట్రాక్టరు పనులు చేసేవారు, ఏ2 అశోక్ కార్పొటరు సెక్యూరిటి ఏజెన్సీ జీవనం, ఏ4 సచివాలయం, రైల్వేశాఖ మొదలగు ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలి చేసి ఈమోసాలకు ఒడిగట్టేవారని తెలిపారు. ఈసమావేశంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



# కలిసిగట్టుగా పని చేయాలి

**: పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**

**గడివేముల, ఆగస్ట్10, ప్రభాతవార్త ;** అభివృద్ధికి కార్యకర్తల్లా కలిసిగట్టుగా సమన్వయంతో పనిచేయాలని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గురువారంనాడు మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ముందుగా వివిధ శాఖల పనితీరుపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు అన్నిశాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండలాభివృద్ధికి పాటుపడాలని కోరారు. రైతులకు డీఏపీ ధర సొసైటీ రైతు భరోసా కేంద్రాల్లో కంటే బయట మార్కెట్‌లో కంటే తక్కువగా ఉందని, అలాగే బిలకల గూడూరు గ్రామంలో ముస్లీం జనాభా 1100 ఉంటే గతంలో ఇద్దరు ఉర్దూ టీచర్లు ఉండేవారని, ఇప్పుడు ఒక టీచర్ మాత్రమే ఉన్నారని, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన మండల విద్యాశాఖ అధికారి డిప్యూటేషన్ మీద మరొక ఉపాధ్యాయులను నియమిస్తామని హామీ ఇచ్చారు. కొర్రపోలూరు గ్రామంలో దాదాపు 30 విద్యుత్ స్తంభాలు కూలడానికి సిద్ధంగా ఉన్నాయని, వాటి స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ మూలింటి మాలిక్ బాషా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కొత్త విద్యుత్ స్తంభాలను మార్చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పాణ్యం...

2లో

# నిధులు మంజూరు చేస్తాం.. అభివృద్ధి పనులు చేయండి..!

- పనులు పూర్తి చేయడంలో అధికారులు శ్రద్ధ చూపాలి
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



**నిధులు మంజూరు చేస్తాం, క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని,పనులు పూర్తి చేయడంలో అధికారులు శ్రద్ధ చూపాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జిల్లా కలెక్టర్ డా.జి సృజన అధ్యక్షతన ఆదోని, ఆలూరు నియోజకవర్గాలకు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై జిల్లా,నియోజకవర్గ స్థాయి అధికారులతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.**

2లో

**ఆదోని,ఆగస్టు 10,ప్రభాతవార్త** ఈ సమావేశంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి,ఎమ్మెల్సీ మధుసూదన్,ఆదోని మున్సిపల్ చైర్మన్ శాంత,సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల



మేరకు నియోజకవర్గాల వారిగా సమీక్ష సమావేశాలు ర్వహించుకుంటున్నామన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక సమస్యలను ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి చర్చించి పరిష్కరించుకోవాలన్నది ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించి రోడ్లు,తాగునీరు తదితర సమస్యలకు సంబంధించి 90శాతం పూర్తై,10శాతం పనులు నిలిచిపోయిన వాటిని వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక పని మొదలు పెట్టినప్పటి నుంచి ఆపని పూర్తయి నిర్వహణలో బాగుంది అనేంతవరకు అధికారులు పూర్తి భాద్యత తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులపై ప్రజలకు చాలా అంచనాలు ఉంటాయని ప్రజల...

# ఓటర్ల ఇంటింటి సర్వే వందశాతం పూర్తి కావాలి

**– రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి**

**నంద్యాల, ఆగష్టు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితాలో 2024లో భాగంగా ఇంటింటి సర్వే 100 శాతం పూర్తి కావాలని అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అదేశించారు. గురువారం అమరావతి నుండి విడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లకు సమీక్షించారు. నంద్యాల జిల్లా నుంచి జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్, డిఆర్వో పుల్లయ్య, ఈఆర్వోలు తదితరలు హాజరయ్యారు. ఈసందర్భంగా ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ ఫారం-6 కొత్త ఓటర్లకు 18 సంవత్సరాలు నిండిన వారికి ఇవ్వాలని, ఫారం-8 చిరునామామార్పుల కొరకు ఇవ్వాలన్నారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం అదేశాల మేరకు షెడ్యూల్ ప్రకారం ప్రణాళిక బద్ధంగా, పారదర్శకంగా ఓటర్ల జాబితా ప్రక్రియపూర్తి చేస్తున్నామని వివరించారు. ఎలాంటి పెండింగ్ లేకుండా ఇంటింటి సర్వేను వేగవంతం చేసి ఈనెల 21లోపల పూర్తిచేస్తామన్నారు. కొత్త ఓటు నమోదుకు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 18, 19 సంవత్సరాల వయసు ఉన్నవారు ట్రాన్స్ జండర్లు, నిరాశ్రయుల జాబితా తయారిలో ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.





# సచివాలయాల్లో .. సమాచార హక్కు చట్టం అమలు

**- ప్రభుత్వం జిఓనం.437 జారీ**

**నంద్యాల విద్య, ఆగష్టు 10, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ సచివాలయాల వ్యవస్థలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి సచివాలయాల్లో ఆర్టీఐ వ్యవస్థ ఏర్పాటుచేస్తు ప్రభుత్వం జీఓనం.437ను పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కమిషనరు రాజశేఖర్ జారీచేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో మరింత పారదర్శకత కోసం ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాల్లో సమాచారహక్కు చట్టం అధికారులను నియమిస్తు ఉత్తర్వులు జారీచేసింది. సచివాలయాల్లో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అఫీసరుగా పంచాయితీ గ్రేడ్-5 సెక్రెటరీ, (పిఐఓ) అసిస్టెంటు పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అఫీసరుగా సచివాలయంలో పనిచేసే డిజిటల్ అసిస్టెంట్‌ను నియమించారు. ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ అధికారిగా ఎంపిడిఓ నియమించారు. సచివాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ప్రతి కార్యక్రమాలు దిగ్విజయంగా జరిగాలని, ప్రతి అధికారి అందుబాటులో ఉండాలని సూచించారు.

# సర్పంచుల వ్యవస్థను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వం

**: మహాధర్నాలో పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్**



**కర్నూలు విద్య, ఆగష్టు 10, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు కేటాయించిన నిధులను దారి మళ్లించి సర్పంచుల వ్యవస్థను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వ వైఖరీపై రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ గురువారం ధర్నా చౌక్‌లో మహా నిరసన కార్యక్రమం చేపట్టింది. గ్రామ పంచాయితీ నిధులు, సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ బిజెపి, జనసేన అధ్వర్యంలో మహాధర్నాలో పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రవేశపెట్టె ప్రతి బిల్లుకు వైసీపీ పార్టీ మద్దతు ఇస్తుంది అందుకే రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం అవసరమైన నిధులను సమకూర్చుతుంది. రూ.8300 కోట్లు గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. గ్రామీణ రోడ్లకు, పాఠశాలల అభివృద్ధికి మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు ఇవ్వడం జరిగింది. ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఖర్చు చేయాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కాదారి పట్టించి దుర్వినియోగం చేస్తుందన్నారు. గ్రామీణ అభివృద్ధికి కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించి సరైన లెక్కలు చూపిస్తే మరిన్నినిధులు పంచాయితీలకు కేంద్రం ఇచ్చే అవకాశం ఉందన్నారు. అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి, జనసేన పార్టీలు కలిసి పోరాటం చేస్తాయన్నారు. వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసే పోటీచేస్తాయన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధ భేరి

**-మాజీ ఎమ్మెల్యే బిసి**



**బనగానపల్లె రూరల్, ఆగష్టు 10, ప్రభాతవార్త:** సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా గురువారం ఆలగనూరు రిజర్వాయర్‌ను మాజీ ఎమ్మెల్యే బిసి జనార్థన్‌రెడ్డి నియోజకవర్గంలోని రైతులతో కలిసి పరిశీలించారు. ఈమేరకు మాజీ ఎమ్మెల్యే బిసి మాట్లాడుతూ ప్రాజెక్టుల మరమ్మత్తులు చేపట్టలేని వైసీపీ ప్రభుత్వం రాయలసీమలో ప్రాజెక్టులు నిర్మిస్తామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. రూ.25 వేల కోట్లు ఖర్చుచేస్తే ఆలగనూరు రిజర్వాయర్‌లో 3 టిఎంసిల నీటిని నిల్వ వుంచుకోవచ్చన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి అలగనూరు రిజర్వాయర్‌ను మరమ్మత్తులు చేస్తున్నామని వైసీపీ నాయకులు కాలయాపన చేస్తున్నారన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు మంత్రులు ప్రాజెక్టులకు నీరు తీసుకురావాలనే విషయాన్ని మరిచిపోయారని అది వీరి అసమర్థతకు ఇది నిదర్శనమన్నారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం రైతులను సర్వనాశం చేస్తుందని ఆయన గుర్తుచేశారు. ప్రజాధనాన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులు మరిచిపోవాల్సిందేనా..!

**- రైతుల కష్టాలు కనపడవా : మాజీ ఎమ్మెల్యే**



**మిడుతూరు, ఆగస్ట్10, ప్రభాతవార్త ;** రాష్ట్రంలో ఎక్కడ ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని, కనీసం రిజర్వాయర్‌లకు చిన్నచిన్న మరమ్మతులు కూడా చేయలేని స్థితిలో అధికార పార్టీ ఉందని, దీంతో రైతులు పడే కష్టాలు కనపడవా అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరమ్మతులు మరిచిపోవాల్సిందేనా అంటూ మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా మండలంలోని అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాగునీటి ప్రాజెక్టులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చాడన్ననరు. అయితే రిజర్వాయర్ సమస్య పరిష్కారంలో అధికార పార్టీ పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తుందని దివంగత నేత వైస్ రాజశేర్‌రెడ్డి ఆరంభోత్సవం చేసిన ఈ ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టకపోవడం విచారకరమన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో ప్రజాధనాన్ని కాపాడుతామంటూ రివర్స్ టెండరింగ్ అంటూ సాగునీఇ ప్రాజెక్టుల్లో అవినీతి జరగకుండా పారదర్శకంగా నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం 2017 సంవత్సరంలో చిన్నగండితో మొదలైన రిజర్వాయర్ కట్ట పతనం మరమ్మతులకు నోచుకోక మూడు కోట్లతో మరమ్మతులు చేయడం వదిలి, అదనపు టెండర్ల ద్వారా రూ.26 కోట్లకు మరమ్మతులకు ప్రభుత్వం టెండర్లు పిలిచిందంటే ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినట్లు కాదా అని ప్రశ్నించారు. ముఖ్యంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని గొప్పలు చెప్పుకోవడమే కానీ ఇక్కడ రైతులు పడుతున్న కష్టాలు కనిపించవా అంటూ విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, లేదంటే రైతులు ప్రజా ప్రతినిధులకు తగిన గుణపాఠం చెబుతారని మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కాతా రమేష్‌రెడ్డి, గడివేముల టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యంరెడ్డి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు రమణమ్మ, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కస్వ శంకరరెడ్డి, గుండం శివరామిరెడ్డి, గుండం మురళీమోహన్‌రెడ్డి, నాగిరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, మిడుతూరు, గడివేముల మండలాల రైతులు పాల్గొన్నారు.

# ఆహార సరఫరాలో అవినీతికి పాల్పడితే.. చర్యలు తప్పవు

**– ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి**



**ఎమ్మిగనూరు క్రైం, ఆగష్టు 10 ప్రభాతవార్త:** పేదలు, విద్యార్థులు, గర్భిణిలకు ఆహార భద్రత కింత అములు చేస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు అందాలని, ఆహార సరఫరాలో అవినీతికి పాల్పడితే వారిపై చర్యలు తప్పవని రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు. గురువారం ఎమ్మిగనూరు పట్టణంలోని పలు అంగన్వాడీ కేంద్రాలు, సివిల్ సప్లయ్ గోడౌన్, డీలర్ షాపులను, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని బనవాసి గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులకు ప్రభుత్వం అందిస్తున్న ఆహార పథకాల గురించి తెలియచేశారు. పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాల్లో రికార్డులను పరిశీలించారు. గర్భిణీలను, పిల్లలను పౌష్టికాహారం సక్రమంగా అందచేస్తున్నారా..?లేదా అనే విషయాలను ఆడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారం సక్రమంగా అందచేయలేని అంగన్వాడీ కేంద్రాలపై 9490551117 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. లేదా 155235 టోల్ ఫ్రీ నెంబర్‌కు కూడ ఫిర్యాదు చెయ్యవచ్చన్నారు. తనిఖీలలో గుర్తించిన లోటుపాట్లను సంబంధిత శాఖల అధికారులకు నివేదిక పంపి తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు.



# దైవ దర్శనానికి వెళుతూ.. మృత్యుఒడిలోకి..!

- రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి..
- ఐదుమందికి గాయాలు





2లో

**హాలహర్వి, ఆగష్టు 10, ప్రభాతవార్త :** దైవ దర్శనానికి వెళుతూ మృత్యుఒడిలోకి చేరుకున్న సంఘటన హాలహర్వి మండలం చింతకుంట గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన రమేష్, మారుతి, యువరాజు, నాగార్జున, గిరీష్, విశ్వనాథ్, మంజులు స్నేహితులతో కలిసి గురువారం తెల్లవారుజామున బళ్లారి నుంచి దైవ దర్శనానికి కెఏ34పి 6189అను నంబరు గల కారులో మంత్రాలయం వెళ్తున్నారు. అయితే కారు అతివేగంగా వెళుతుండడంతో చింతకుంట మలుపు వద్ద అదుపుతప్పి బోల్తాపడింది. కారులో ఉన్న స్నేహితులంతా చెల్లాచెదురైపోయారు. క్షతగాత్రులు ప్రమాదం జరగడంతో కేకలు వేశారు. చింతకుంట గ్రామస్తులు అరుపులు విని సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదంలో గాయపడిన వారిని బయటకు తీశారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయ్యింది. చింతకుంట గ్రామస్తులు వెంటనే హాలహర్వి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ నాగేంద్ర,ఏఎస్ఐ ఇంద్రుడు,పోలీసులు గోవర్ధన్‌లు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో రమేష్(24),మారుతి(28)లు అక్కడికక్కడే మృతిచెందారు. మిగిలిన యువరాజు, నాగార్జున,

# ఆన్‌లైన్ మోసం ఊబిలో యువత, ఉద్యోగులు

- యాప్‌లు క్లోస్ కావడంతో గుండెలు బాదుకుంటున్న యువత
- నందికొట్కూరులో కోట్లలో నష్టం ?

**నందికొట్కూరు, ఆగష్టు 10, ప్రభాతవార్త:** ఎంత కష్టపడ్డ ఎదగలేము ఒకే సారి కోటీశ్వరులం అవుదామని యువత మరియు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు ఆన్‌లైన్ మోసం ఊబిలో చిక్కుకొని మోసపోయిన సంఘటన గత వారం రోజులుగా పట్టణంలో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆన్‌లైన్‌లో ముందుగా ప్రముఖ కంపెనీల నుండి పెట్టుబడి మీద ఎంత వస్తుంది, గొలుసు సిస్టం ద్వారా ప్రతి రోజు మీకు ఇంత ఆదాయం వస్తుందని బెనిఫిట్ లిస్టును నెట్‌లో విడుదల చేస్తారు. ఉదాహారణకు సిఇ ప్లాన్ రూ.5800లు దీనికి ఇందులో వచ్చే ఆదాయం రూ.14500లు ఇందులో ఇద్దరిని చేర్పిస్తే రూ.29000లు దీనికి ఇంకా అదనపు బోనస్ ఉంటుందని ప్రచారం. దీనికి ఆకర్షితులైన యువతతో పాటు ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు అనేక కంపెనీల ప్రకటనలతో బెనిఫిట్ కోసం చెల్లించిన మొత్తం కోట్లలో ఉంటుందని చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఇటీవలే ఆన్‌లైన్ యాప్‌లు హాఠాత్తుగా క్లోజ్ కావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.ఇది దేశ వ్యాప్తంగా జరిగిందా లేక మన రాష్ట్రంలో జరిగిందా అనే దానిపై భాధితులు ఆరా తీస్తున్నట్లుగా తెలిసింది. భాధితులు తేలుకుట్టిన దొంగల్లా ఇటు పోలీసుల వద్ద కేసులు పెట్టలేక ఉన్నదంతా పోవడమే కాక తీవ్రస్థాయిలో అప్పులపాలు అయినట్లుగా సమాచారం. ఇందులో నిరుద్యోగ యువత మోసపోయారంటే అర్థం ఉంటుంది కాని ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు ఇందులో పెట్టుబడులు పెట్టి మోస పోవడంపై జోరుగా చర్చించుకుంటున్నారు. యువతను మోసం చేస్తున్న




**యాప్‌లను నిషేధించాలి :** దేశంలోని యువతను మోసం చేస్తున్న ఆన్‌లైన్ యాప్‌లను నిషేధించాలని ఎబివిపి నాయకులు భానుప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రముఖ కంపెనీలు మోసకారి ప్రకటనలతో అతిగా ఆశ చూపి కోట్లాధి రూపాయలతో యువతను పక్కదారి పట్టిస్తున్న బోగస్ కంపెనీలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# మట్టిమిద్దె కూలి వృద్ధురాలు మృతి

**నందికొట్కూరు, ఆగష్టు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో బుధవారం రాత్రి నుండి తెల్లవారుజాము వరకు కురిసిన భారీ వర్షానికి మట్టిమిద్దె కూలీ సావిత్రమ్మ(74) అనే వృద్ధ మహిళ మృతి చెందింది. రాత్రి ఇంట్లో భర్త నారాయణరెడ్డి మరో ఇద్దరు నిద్రిస్తుండగా పైకప్పు కూలీ సావిత్రమ్మ మీద పడడంతో తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో కర్నూలుకు తరిలిస్తుండగా ఆమె మృతి చెందినట్లుగా స్తానికులు తెలిపారు. పడి వున్న ఆమెను రక్షించేందుకు గ్రామస్తులు ప్రయత్నించగా అప్పటికే ఆమె మృతి చెందిందని స్తానికులు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే తహాసిల్దార్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.



## రేషన్ బియ్యం పట్టివేత



**చాగలమర్రి, ఆగస్టు10, ప్రభాతవార్త:** మండలంలోని మద్దురుమెట్ట సమీపంలో 40వ జాతీయ రహదారి పై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ సీఐ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి అక్రమంగా తరలిస్తున్న దాదాపు 300 బస్తాల రేషన్ బియ్యంతో ఉన్న లారీని గురువారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నంద్యాల జిల్లా వెలుగోడు నుంచి కర్నాటక రాష్ట్రంలోని బంగారుపేటకు ఏపీ 27 ఎక్స్ 1702 నంబర్ గల లారీలో దాదాపు బియ్యం బస్తాలు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు, సిబ్బంది మద్దురు మెట్ట వద్ద దాడిచేసి బియ్యం లారీని స్వాధీనం చేసుకున్నారు. లారీ డ్రైవర్ సికిందర్‌తోపాటు దళారీ వెంకటేశ్వరరెడ్డిని అదుపులోకి తీసుకుని లారీని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమ రవాణాకు కారణమైన నిందితుడు ఖలీల్ కోసం గాలిస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో సివిల్ సప్లయ్ డీటీ సోమశేఖర్‌రెడ్డి, విజిలెన్స్ సిబ్బంది సిద్దయ్య, జమాల్, ప్రవీణ్, సుబ్బరాయుడులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీ ఆకస్మిక తనిఖీ



**చాగలమర్రి, ఆగస్టు10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రేషన్ సరుకులను ఇంటి వద్దకే పంపిణీ చేయడానికి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసిందని సీఎస్ డీటీ సోమశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పలు కాలనీల్లో రేషన్ సరుకుల పంపిణీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంపిణీ సక్రమంగా అందుతుందా లేదా అని కార్డుదారులను అడిగి తెలుసుకున్నారు. రేషన్ పంపిణీ చేసే వాహనాలు తప్పనిసరిగా కార్డుదారుడి ఇంటి వద్దకే వెళ్లి సరుకులను అందించాలని ఆయన తెలిపారు. అనంతరం వాహనదారులు, కార్డుదారులకు ముందస్తు సమాచారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా బిటి నాయుడికి సన్మానం



**ఎమ్మిగనూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త:** ఇటీవల నిర్వహించిన టిడిపి సమావేశంలో కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షుడిగా ఎన్నికైన ఎమ్మెల్సీ బిటి నాయుడును, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సోమిశెట్టి వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించి గజమాలతో ఎమ్మిగనూరు నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బివి.జయనాగేశ్వర రెడ్డి అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం స్థానిక కుర్ని కళ్యాణ మండపంలో ఎమ్మిగనేరు నియోజక వర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, యువత, నందమూరి అభిమానులు, టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు, ఐటిడిపి సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు.

## డైట్ విభాగాన్ని తనిఖీ చేసిన ఆసుపత్రి అధికారి



**కర్నూలు అర్బన్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆసుపత్రిలో ఉన్న డైట్ వస్తువులు, కూరగాయల సామాగ్రి ఇతరత్రా ఉన్న వాటిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వి వెంకటరంగారెడ్డి అరా తీశారు. అనంతరం పేషెంట్లకు మెరుగైన రుచికరమైన భోజనం అందించాలని డైట్ సిబ్బందికి అదేశించారు. పేషెంట్లకు మెను ప్రకారం భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. అంతేకాకుండా డైట్ ఉన్న పరిసరాలను ప్రతిరోజు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అదేశించారు. ఆసుపత్రిలో పలు విభాగాలైన జిఈ, గైనిక్, చిన్నపిల్లల విభాగాలను సందర్శించి బిల్డింగ్ మరమ్మత్తులు ఉన్నచోట మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీర్లకు తెలియజేశారు. ఈకార్యక్రమానికి సిఎస్ఆర్ ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ డా.హేమనలిని, ఆర్ఎంఓ డా.వెంకటరమణ, హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల, డైట్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ శనివారం పాఠశాలలకు సెలవు

**నంద్యాల విద్య, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఈనెల మొదటిలో కురిసిన అతిభారీ వర్షాలకు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ ఇచ్చిన సూచనల మేరకు వరసగా నాలుగు రోజులు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. అయితే రెండవ శనివారం పనిచేయాలన్న నిబంధనను విధించారు. ప్యాప్టొ సంఘనాయకులు నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డిని కలిసి సెలవు ఇవ్వాలని కోరారు. దీంతో రెండవ శనివారం పాఠశాలకు సెలవు ప్రకటిస్తు జిల్లా విద్యాశాఖ అధికారి అదేశాలు జారీచేశారు. సెలవురోజుల్లో ఏ పాఠశాలలు కూడ పనిచేయకూడదని ఆయన ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్యాప్టొ విజ్ఞప్తి మేరకు సెలవు ఇచ్చిందున

# పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాం

**- అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**- పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**



**గడివేముల, ఆగస్టు10, ప్రభాతవార్త ;** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చారని, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మండలకేంద్రమైన గడివేముల సచిఆలయం-01 పరిధిలో గురువారంనాడు ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానులు బాణసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం వైఎస్సార్సీపీ రంగులతో కూడిన గజమాలతో ఎమ్మెల్యేను సన్మానించి అభిమాన్నాన చాటుకున్నారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు మరింతగా ముందుకెళ్లే కార్యక్రమంలో భాగంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కుల, మత, రాజకీయాలతో సంబంధం లేకుండా అన్నివర్గాల అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతోనే వైఎస్సార్సీపీ పనిచేస్తోందన్ననరు. ఎవరూ అసంతృప్తి చెందకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ మేలు చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహణ విజయవంతంగా సీఎం జగన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, ఎంపీటీసీ మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, తహసీల్దార్ శ్రీనివాసులు, పెసరవాయి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా రైతువిభాగం అధ్యక్షులు సిరుపా శ్రీనివాసరెడ్డి, వైస్ సర్పంచ్ బాలచిన్ని, ఒకటవ వార్డు మెంబర్ రసూల్‌సాహెబ్, బండపల్లి రమేష్, బొల్లవరం భూపాల్‌రెడ్డి, ఆర్‌బికే చైర్మన్ పుల్లయ్య, సొసైటీ చైర్మన్ చంద్రశేఖరరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, కాలునాయక్, నాగేశ్వరరెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ హుసేన్‌బాషా, బొరుగుల శీను, వంగాల కృష్ణారెడ్డి, శేషాద్రిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో గ్రామ పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యం

**నంద్యాల జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ బైరెడ్డి శబరి**



**నంద్యాల మున్సిపల్, ఆగష్టు 10, ప్రభాతవార్త:** వైకాపా పాలనలో గ్రామ పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యం అయిందని బిజెపి పార్టీ నంద్యాల జిల్లా పార్లమెంటు కన్వీనర్ బైరెడ్డి శబరి తెలిపారు. గురువారం పట్టణంలోని నూనెపల్లె ఫ్లైఓవర్ నుంచి కలెక్టరు కార్యాలయం వరకు సర్పంచుల అధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరు కార్యాలయం వద్ద అందోళన నిర్వహించి కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పాల్గొన్న బైరెడ్డి శబరి మాట్లాడుతూ గ్రామ పంచాయితీలకు రాజ్యాంగబద్దంగా 14,15వ ఆర్థిక సంఘం ద్వారా గడిచిన నాలుగు సంవత్సరాల్లో మన రాష్ట్రానికి రూ.13,369 కోట్లు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఈ నిధులు పంచాయితీ ఖాతాలకు వెళ్లకుండా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించడం జరిగిందన్నారు. దీంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు లేక సర్పంచులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొటున్నారని తెలిపారు. దీంతో ప్రజల కష్టాలను చూడలేక కొంతమంది సర్పంచులు, తమ సొంతంగా డబ్బులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. అయితే వీరికి ఒక్కరూపాయ నిధులు కూడ ప్రభుత్వం ఇవ్వకుండా వేదింపులకు గురిచేయడం జరిగిందన్నారు. సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీ నిధులను ప్రభుత్వం విద్యుత్ బకాయిల పేరుతో ఏకపక్షంగా దారి మళ్లించడం జరిగిందన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూమా కిశోర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులు తమ వార్డు సభ్యులకు తెలియకుండా పంచాయితీబోర్డు తీర్మాణం లేకుండా పంచాయితీ ఖాతాల నుంచి నిధులు మళ్లించడం జరిగిందన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీల ఖాతాలకు నేరుగా నిధులు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ప్రత్యేక ఖాతాలు తెరవాలని కోరినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ష బిజెపి మైనార్టీ మోర్చ జాతీయ సభ్యులు షబనా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2199 పంచాయితీలు ఏకగ్రీవం అయ్యాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు ఈపంచాయితీలకు జనాభా ప్రాతిపదికన రూ.5 లక్షల నుంచి 20 లక్షల వరకు ప్రొత్సాహకర బహుమతిగా పంచాయితీలకు నిధులు కేటాయించాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, సంతజూటూరు సర్పంచ్ యలగల రామచంద్రుడు, బిజెపి నాయకులు అభిరుచి మధు, బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు బ్రహ్మయ్య ఆచారి, జనరల్ సెక్రెటరీ జయభారత్‌రెడ్డి, సీనియర్ నాయకులు మేడా మురళీ, తూము శివారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, భూమా మురళ, చెన్నమ్మ, కృష్ణారెడ్డి, రమేష్‌నాయుడు, అబ్దుల్ రజాక్, ముక్తార్‌బాష, శివకృష్ణ యాదవ్, శివనరసింహాగౌడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదమ్ముల సవాల్.... మిడుతూరులో అధికార పార్టీ మధ్యనే పోటీ

**- ఎన్నికల బరి నుంచి తప్పుకున్న టీడీపీ**

**మిడుతూరు, ఆగస్టు10, ప్రభాతవార్త ;** రాజకీయాలకు అన్నదమ్ములు, మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధువులు ఎవరూ కనపడరు. వ్యక్తిగత బలనిరూపణకే ప్రాధాన్యత. దీనినే నిరంతరం రగులుతున్న రాజకీయ అగ్నిపర్వతం అంటారు. అందరూ చూడడానికి వార్డుమెంబర్ పోటీ చిన్న పదవి అయినా దాన్ని ప్రాధాన్యతను అందూ తారాస్థాయికి తీసుకెళ్లారు. తెలివిగా తెలుగుదేశం పార్టీ మిడుతూరు ఉప ఎన్నికల బరి నుంచి తప్పుకొని ఊపిరి పీల్చుకుంది. మడలంలో మిడుతూరు, వీపనగండ్ల, అలగనూరు, పైపాలెం, జలకనూరు గ్రామాల్లో ఐదువార్డు మెంబర్‌లకు ఉప ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే మిడుతూరులో 13వ వార్డు మెంబర్‌కు అధికార పార్టీకి చెందిన రాజకీయ అన్నదమ్ముల మద్దతుతో ఇద్దరు మహిళా అభ్యర్థులు పోటాపోటీగా ఎన్నికల బరిలో నిలిచారు. దీంతో అన్నదమ్ముల సవాల్‌గా పోటీ నిలిచింది. ఈ వార్డు ఎంబర్‌ల పోటీ నుంచి తెలుగుదేశం పార్టీ తప్పుకోవడంతో అధికార పార్టీ మధ్యనే పోటీ నెలకొంది. వీపనగండ్ల గ్రామంలో వైఎస్సార్ పార్టీ తరపున మూడవ వార్డు మెంబర్‌గా చిన్నస్వాములు నామినేషన్ వేయగా, టీడీపీ పార్టీ తప్పుకుంది. అలగనూరు గ్రాంలో వైఎస్సార్ పార్టీ తరపున పదో వార్డుకు తాటిపాటి సుధాకర్, టీడీపీ తరపున పాలగల్లు శేషన్న, ఎన్నికల బరిలో నిలిచారు. పై పాలెం గ్రామంలో ఐదవ వార్డు మెంబర్గఆ వైకాపా పార్టీ తరపున గ్రామ సర్పంచ్ రామచంద్రుడు, మద్దతుదారుడుగా బాలసుబ్బన్న, టీడీపీ పార్టీ, వైకాపా పార్టీ, బీజేపీల పార్టీ తరపున ఉమ్మడి అభ్యర్థిగా బోయ రమణమ్ములు నామినేషన్ దాఖలు చేశారు. జలకనూరు గ్రాంలో టీడీపీ పార్టీ తరపున 8వ వార్డు అభ్యర్థిగా సిరిగిరి రమణమ్ములు నామినేషన్లు వేయగా, అధికార పార్టీ నుంచి నామినేషన్ వేయలేదు. దీంతో మిడుతూరులో అధికార పార్టీ మధ్యన పైపాలెంలో అధికార పార్టీ, వివిధ పార్టీల మధ్య పోటీ నెలకొన్నగా వీపనగండ్లలో అధికార పార్టీ మాత్రమే నామినేషన్ వేసింది. అలగనూరు గ్రామంలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ మధ్య పోటీ నెలకొనగా, జలకనూరు గ్రామంలో టీడీపీ పార్టీ తరపున మాత్రమే నామినేషనన దాఖలు అయ్యింది. మరి రెండు రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# గోనెగండ్ల సహకారం సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

**- వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యే టికెట్ ఎర్రకోట కుటుంబానికే**




**గోనెగండ్ల ఆగస్టు 10 ప్రభాతవార్త :** గోనెగండ్ల రైతుల సమస్యలను పరిష్కరించి సహకారం సంఘం అభివృద్ది కి కృషి చేస్తామని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని భాషా ఫంక్షన్‌హాల్ నందు నూతన సహకార సంఘం అధ్యక్షుడిగా గంజహళ్ళి తిరుమలరెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ సంఘం ప్రస్తుతం రూ.12కోట్లు టర్నవర్‌లో ఉంది. దీనికి మరిన్ని నిధులు కేటాయించి రైతులకు అప్పులు అందజేసి రూ.20 కోట్ల టర్నవల్ జరిగేలా చూస్తామన్నారు. వచ్చే ఎన్నికలలో వైసిపి తరుపున ఎమ్మెల్యే టికెట్ ఎర్రకోట కుటుంబానికే వస్తుందని ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణరెడ్డి హామీ ఇచ్చారని ఎవరు ఎన్ని ప్రయాత్నలు చేసిన టికెట్ మాత్రం మాకుటుంబానికే వస్తుందని తెలిపారు. కార్యకర్తలు మళ్లీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలి కావున సింగిల్ విండో ప్రెసిడెంట్ పదవిలో మార్పు చేశామని గతంలో బీసీ కులంకు చెందిన వ్యక్తి పదేళ్ల పదవిలో ఉన్నాడని ఆయన గుర్తు చేశారు. పలు సంక్షేమ పథకాలను గురించి ఆయన ప్రసంగిచారు. ఈ కార్యక్రమంలో ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్‌ఛైర్మన్ మాన్సూర్, బాస్కర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బందెనవాజ్, మహేశ్వరరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# బాబుతోనే మన పిల్లల భవిషత్తుకు గ్యారెంటీ-బిసి ఇందిరమ్మ



**పెద్దకొపెర్ల(కోవెలకుంట్ల)అగస్టు 10, ప్రభాతవార్త :** 2024లో మనకు మళ్లి ముఖ్యమంత్రిగా చంద్రబాబు వస్తేను మన పిల్లల భవిషత్తుకు గ్యారెంటి ఉంటుందని బనగానసల్లె మాజీ యంయల్ఎ సతీమణి బిసిఇందరమ్మ అన్నారు. గురువారము బిసిఇందిరమ్మ కోవెలకుంట్ల మండలంలోని పెద్దకొపెర్ల గ్రామంలో స్రీశక్తి కార్యక్రమము సర్పంచు వెంకటేశ్వరరెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్బముగా పెద్దకొపెర్లలో ఇందిరమ్మకు మహిళలు హారతులు పట్టారు. గ్రామవెలువల ఉన్న పంచాయితీ భవననుండి మహిళలు హారతులు పట్టుతూ స్వాగతము పలికారు. అనంతరము అమె గ్రామంలోని అన్ని వీదులను తిరుగునేడు మన పిల్లల భవిషత్తు అందకారమైందని చెప్పారు. ముఖ్యంగా వైసిపి ప్రభుత్వంలో ఏ ఒక్కరి భవిషత్తుకు గ్యారెంటీ దొరకలేదని అది ఒక్క బాబుతోనే సాధ్యము అవుతుందని చెప్పారు. అయన వస్తే మన పిల్లల కోసం సంపద సృష్టించి మనలను సంపన్నులుగా తయారు చేస్తారని చెప్పారు. అలాగే అయన వస్తేనే మన సంతానమునకు భవిషత్తుపై మీద గ్యారెంటీ లబిస్తుందని చెప్పారు. గతంలో అయన ఎన్నో కంపెనీలు రాష్ట్రమునకు తెపించాడు అలాగే కట్టుబట్టలతో వచ్చి ఇతర దేశాలు కూడా ఎపి వైపు చూసే విదముగా 5 సంవత్సరాల్లో చేశాడని చెప్పారు. కాని ఒక్క చాన్సు పేరుతో వచ్చిన వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని రావణకాష్టములాగా తయారు చేస్తుందని చెప్పారు. అందుకే అరు మాసాల్లో కురుక్షేత్ర యుద్దము జరుగ బోతుంది. అందుకు ముందు చూసు ఉన్న మన నాయకుడు చంద్రబాబు మినిమ్యాన్‌ఫెస్టో తయారు చేశాడని చెప్పారు. అందులో బాగంగా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణము, ఏడాదికి ఉచితంగ ఏడాదికి 3 సిలెండర్లు, అలాగే అడబిడ్డ నిది కింద 18సంవత్సరాలు దాటిన వారికి ఏడాదికి రూ 18000 అర్థిక సహాయం, ప్రతి ఇంటికి ఉచితంగా మంచినీటి కుళాయిగలు, అలాగే తల్లికి వందనము పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్న అందరికి రూ 15000 ఇవ్వడానికి మ్యాన్‌ఫేస్టో తయారు చేశాడని చెప్పారు. ఇవే కాకుండా రైతులకు అన్నదాత పేరుతో ఏడాదికి రూ 20000 ఇచ్చి పేద రైతులను అదుకుంటారని చెప్పారు. వీటితో ఇంట్లో చదువుకుని ఉద్యోగము రాక ఉన్న ప్రతి నిరుద్యోగికి ఉద్యోగము సంపాదించుకునే వరకు నెలకు యువగళం నిధి పేరుతో రూ 3600 జరుగుతుందని చెప్పారు. కావున రాబోవు 2024లోనైనా మనము జాగ్రత్త పడక పోతే మన పిల్లల జీవితాలు అందకారము అవుతాయని చెప్పారు.

# విద్యార్థులకు గుర్తుతెలియని వ్యక్తులు ఇచ్చిన తినుబండారాలు

**- అస్వస్థతకు గురైన విధ్యార్థులు**

**- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విధ్యార్థులు**



**మంత్రాలయం, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన కొందరు విద్యార్థులు గుర్తుతెలియని వ్యక్తులు ఇచ్చిన తినుబండారాలు తిని అస్వస్థతకు గురయ్యారు. వివరాల మేరకు సూగూరు గ్రామానికి చెందిన చాందు, మల్లేశ్వరి తదితర సుమారు 20 మంది విద్యార్థులు మంత్రాలయంలోని శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యనభ్యసిస్తున్నారు. అయితే గురువారం పాఠశాల సమయం ముగిసిన తరువాత బసుస్సలో తమగ్రామానికి వెళ్ళడానికి మంత్రాలయం బస్టాండ్‌లో ఉన్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఈ విధ్యార్థుల వద్దకు వచ్చి వీరికి తినుబండారాలు ఇచ్చారు. వీటిని తిన్న విధ్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఇద్దరి విద్యార్థులతో పాటు మరో ఆరుమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. కడుపునొప్పితో పాటు వాంతులు అయ్యాయి. విద్యార్థులను కల్లుదేవకుంట ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. సమారారం తెలుసుకున్న ఎస్ఐ వేణుగోపాల్‌రాజు వివరాలు సేకరించారు. విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం లేదని తెలుసుకున్నారు. విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో విధ్యారుల తల్లిదండ్రులు ఎద్దఎత్తున విలపించారు. గుర్తు తెలియని వ్యక్తులను గుర్తించి వారిని శిక్షించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## టిడిపి పోరాటం వల్లే తెరుచుకుంటున్న పోతిరెడ్డిపాడు గేట్లు



**నంద్యాల, ఆగష్టు 10, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అలుపెరగని పోరాటం వల్లే నేడు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ గేట్లు తెరుచుకుంటున్నాయని నంద్యాల జిల్లా టిడిపి నాయకులు, సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీశైలం జలాశయంలో 854 అడుగుల నీటిమట్టం ఉంటే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాతో పాటు రాయలసీమ రైతాంగానికి సాగునీరిచ్చే అవకాశం ఉండేదన్నారు. ఈఏడాది శ్రీశైలం నీటిమట్టం 860 అడుగులు దాటినప్పటికి ప్రభుత్వం సాగునీటి విడుదల చేయలేదన్నారు. మరోపక్కా తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి పేరుతో దిగువకు నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో రైతులు వరిపంట సాగుకోసం వరినారుమళ్లు చేసి సాగుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. అయితే సాగునీరు రాకపోవడంతో వరినారుమళ్లు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. రైతులు ఎదుర్కొంటున్నసాగునీటి సమస్యలను ఏ ఒక్క అధికార పార్టీ నాయకునికి చీమకుట్టినట్లు కూడ లేకపోవడం ఎంతో కలిచివేసిందన్నారు. దీంతో రైతులకు సాగునీరు అందించాలని ఇటీవల టిడిపి యువకిశోరం భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి తాను కలిసి కెసికెనాల్ అధికారులకు సమస్యను వివరించడం జరిగిందన్నారు. ఈనెల 16లోగ సాగునీరు విడుదల చేయకపోతే తామే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసుకుంటామని అధికారులకు టిడిపి పార్టీ తరుపున అల్టిమేటం చేయడం జరిగిందన్నారు. దీంతో అధికారులు, ప్రభుత్వం స్పందించి శుక్రవారం ఉదయం 9 గంటలకు పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ గెట్లను తెరవడానికి ముహుర్తం ఖరారు చేయడం జరిగిందన్నారు. దీంతో టిడిపి చేసిన కృషికి నంద్యాల జిల్లాలోని రైతులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, టిడపి పార్టీ నాయకులకు అభినందనలు తెలిపారు.

## పంటకోత ప్రయోగాలపై శిక్షణ



**తుగ్గలి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలో పంటకోత ప్రయోగాలతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఏఓ పవన్‌కుమార్ అన్నారు. గురువారం మండల వ్యవసాయ కార్యాలయంలో ఏఓ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో రైతుభరోసా కేంద్రాల సిబ్బందికి పంటకోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఎ మోహన్ విజయ్‌కుమార్, డివిజనల్ సహాయ గణాంక అధికారి రవిప్రకాష్, ఏఎస్ఓ రామాంజనేయులు, ఏఈఓ లక్ష్మీ చైతన్యలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎ మోహన్ విజయ్‌కుమార్, డివిజన్ సహాయ గణాంకాధికారి రవిప్రకాష్‌లు మాట్లాడుతూ ఖరీఫ్, రబీ సీజన్‌లలో ఎంపిక చేసిన గ్రామాల్లో ఎస్‌బిఐ జనరల్ ఇన్సూ అధికారుల సమక్షంలో పంటకోత ప్రయోగాలు చేపట్టి అంచనాలు తయారు చేయాలని సూచించారు. దీంతో రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను పొందుతారని అన్నారు. పంటకోత ప్రయోగాల వల్ల దిగుబడి అంచనా వేయవచ్చుని, పంటల భీమా, నష్టపరిహారం అందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. వరి, పత్తి, వేరుశనగ, మిరప, ఉల్లి తదితర పంటలలో పంటకోత ప్రయోగాలు ఎలా చేపట్టాలో వివరించారు. ఏఓ పవన్‌కుమార్ మాట్లాడుతూ ఆర్‌బికెల ద్వారా సెప్టెంబరులోపు 3200మెట్రిక్‌టన్నుల ఎరువులను రైతులకు పంపిణీ చేయాలని సూచించారు. అర్హులైన వారందరు కౌలుకార్డులు తీసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ చైతన్య సరస్వతి, రైతుభరోసా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొననారు.

## రాబోవు స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్‌కు 247 పోస్టులు



**కర్నూలు అర్బన్, ఆగష్టు 10, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో నిర్మాణమవుతున్న కొత్త స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్‌కు 247 పోస్టులు విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీచేసింది. అధునాతమైన క్యాన్సర్ హాస్పిటల్ రూ.90 కోట్లతో నిర్మాణం అవుతున్న సంగతి విధితమే. అందులో రూ.54 కోట్ల కేంద్ర ప్రభుత్వం ఎన్సీసీడీసీ ఫండ్స్ కింద రిలీజ్ చేయగా, రాష్ట్ర ప్రభుత్వ షేర్ రూ.36 కోట్లు క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం దాదాపు పూర్తికావచ్చింది. ఈనేపథ్యంలో స్టేట్‌క్యాన్సర్ ఆసుపత్రిలో చాల మంది డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది, నర్సులు అవసరమవుతారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్తగా 247 పోస్టులను కొత్తగా మంజూరు చేసి భర్తీ చేయడానికి అడ్మినిస్టేటివ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. ఇంతకాలం ఎదురుచుస్తున్న కర్నూలు జిల్లాతో పాటు ఇతర జిల్లాల వారికి వైద్యం అందుబాటులో ఉంటుంది.

## బ్యాంకు ఖాతాదారుల సొమ్ము మాయం

**కొత్తపల్లి, అగష్టు10, ప్రభాతవార్త ;** మండలంలోని ఇద్దరి స్టేట్‌బ్యాంక్ ఖాతాలో సొమ్ముమాయమైంది. ఖాతాదారులకు తెలియాకుండానే ఖాతాలో ఉన్న సొమ్ము కొల్లగొడుతున్నారు. మండలంలోని ముసలి మడుగు గ్రామానికి చెందిన మధుకృష్ణా చేపలవేట కూలీ పనులు చేసుకుంటు జీవనం సాగిస్తుంటాడు. వేసవి కాలంలో చేసిన ఉపాధివనులు నుంచి వచ్చి వేతనం తాను దాచుకున్న సొమ్ము స్టేట్‌బ్యాంక్ ఖాతాలో రూ.15000 జమచే సుకున్నాడు. ఈ నెల 7న రూ.9000 8న రూ.4500 మాయమయ్యాయి. అ దేవిధంగా ఈ నెల 6న శివపురం గ్రామానికి చెందిన నాగర్జున స్టేట్‌బ్యాంక్ ఖాతాలో రూ. 8700 మాయమయ్యాయి. దీని ఖాతాదారులు బ్యాంకు అధికారులను సంప్రదించగా ఉన్నతఅధికారుల దృష్టికి తీసుకేళ్తామని పూర్తి సమాచారం తెలియదానికి కొన్ని రోజులు సమయం పడుతు దన్నారని బాధితులు వాపోతున్నారు. బ్యాంకు ఖాతాలో బ్యాలెన్స్ చూసుకోని నిరక్షరాస్యులు బాధితులై ఉంటారని పలువురు అనుమానం వ్యక్తంచెస్తున్నారు. పోలీస్‌లు స్పందించి ఖాతాలు సొమ్ముమాయం చెస్తున్న వారి ఆటకట్టించాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా నాభూమి, నాదేశం కార్యక్రమం

**బండిఆత్మకూరు, ఆగష్టు 10, ప్రభాతవార్త:** అజాదీ అమృత్ మహోత్సవంలో భాగంగా గురువారం నాభూమి, నాదేశం కార్యక్రమంలో ఏ కోడూరు, పార్నపల్లె గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈకార్య క్రమంలో భాగంగా పార్నపల్లె సచివాలయం, ఏకోడూరు ఎలిమెంటరీ స్కూల్ వద్ద శిలాఫలకాలను అవిష్కరించి నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం అక్కడున్న వారి చేత పంచ్‌ప్రాణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏ కోడూరు స్కూల్ నందు మిలటరీలో పనిచేస్తు రిటైర్డు అయిన మండే నాగరాజును మండల అధ్యక్షులు దెరెడ్డి చిన్నసంజీవరెడ్డి, ఎంపిడిఓ వాసుదేవగుప్తా, సర్పంచ్ మన్నె జ్ఞానభరణం, ఏపీఓ వసుధ సన్మానించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో ఏపీఎస్‌పిడిసిఎల్ శశికళారెడ్డి, పార్నపల్లె సర్పంచ్ షబ్బీర్ అహమ్మద్, ఉప సర్పంచ్ రామలింగేశ్వర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు వెంకటరాముడు, సుబ్బారావు, మన్నె కుమార్‌బాబు, శ్రీకాంత్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వెలుగోడు ఎస్ఐగా వెంకటప్రసాద్

**వెలుగోడు, ఆగష్టు 10, ప్రభాతవార్త :** వెలుగోడు మండల ఎస్ఐగా వెంకటప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఐగా విధులు నిర్వహించిన జగన్మోహన్ వీఆర్‌కు బదిలి కావడంతో అనంతరం జిల్లా నుంచి ఎస్ఐ వెకటప్రసాద్ వెలుగోడుకు బదిలిపై వచ్చారు. ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.